# రక్తం-దానిలోని అంశాలు - 2011

1. శరీరంలో ద్రవరూప కణజాలం_____.
2. రక్తంలో కణాలు తేలుతూ ఉండే ద్రవాన్ని _____ అంటారు.
3. రక్తంలో_____ మాత్రిక.
4. రక్తం గడ్డకట్టినప్పుడు, దాని మీద ఉండే స్వచ్ఛమైన ద్రవాన్ని _____ అంటారు.
5. ప్లాస్మాలో_____ నుంచి _____ శాతం నీరు ఉంటుంది.
6. రక్తం గురించి పరిశీలనను_____అంటారు.
7. రక్తంలో కణాంత ద్రవాన్ని _____అంటారు.
8. పెద్దవారిలో సుమారు_____లీటర్ల రక్తం ఉంటుంది.
9. _____లేదా _____ పరీక్ష నాళికలో రక్తాన్ని గడ్డ కట్టనీయవు.
10. 0.9 శాతం సోడియం క్లోరైడ్ ద్రావణాన్ని _____ అంటారు.
11. ప్లాస్మాలో మొత్తం లవణాల శాతం _____.
12. ప్లాస్మాలో సుమారు_____ శాతం కర్బన రసాయనాలు ఉంటాయి.
13. రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టకుండా సహాయపడే ప్రోటీన్ _____.
14. ప్లాస్మా కొద్దిగా _____లక్షణం కలిగి ఉంటుంది.
15. ఒక మి.లీ. రక్తంలో ఉండే ఎర్రరక్తకణాల సంఖ్య _____.
16. _____ వంటి కొన్ని జీవుల్లో ఎర్రరక్త కణాల్లో కేంద్రకం ఉంటుంది.
17. పెద్దవారిలో ఎర్రరక్త కణాలు_____లో ఏర్పడతాయి.
18. ఎర్రరక్త కణాల ఉత్పత్తిని_____అంటారు.
19. ఎర్రరక్త కణాలు_____రోజులు జీవిస్తాయి.
20. ఎర్రరక్తకణాల స్మశాన వాటిక అని _____ను అంటారు.
21. ఎర్రరక్తకణాలు_____కలిగి ఉండటం వల్ల ఎర్రగా ఉంటాయి.
22. రక్తంలోని హీమోగ్లోబిన్_____ని _____ని తీసుకెళుతుంది.
23. ఒక మి.లీ. రక్తంలో తెల్ల రక్త కణాల సంఖ్య _____.
24. తెల్ల రక్త కణాలు_____రోజులు జీవిస్తాయి.
25. ఎసిడోఫిల్స్‌లో కేంద్రకానికి_____ తమ్మెలుంటాయి.
26. _____కేంద్రకం 'ఎస్' ఆకారంలో ఉంటుంది.
27. తెల్ల రక్త కణాలన్నింటి కంటే తక్కువ సంఖ్యలో ఉండేవి _____.
28. _____లో కేంద్రకానికి 5 లేక 6 తమ్మెలుంటాయి.
29. _____కణాలని శరీరంలోని సూక్ష్మ రక్షక భటులంటారు.

30. _____తెల్ల రక్త కణాలన్నింటిలోకెల్లా వీటి సంఖ్య చాలా ఎక్కువ.
31. తెల్ల రక్త కణాలన్నింటిలో అతి చిన్నవి _____.
32. ఎయిడ్స్ వంటి వ్యాధిలో నాశనమయ్యే రక్త కణాలు _____.
33. _____తెల్ల రక్త కణాలన్నింటిలోకెల్లా చాలా పెద్దది.
34. _____లో కేంద్రకం మూత్రపిండాకారంలో ఉంటుంది.
35. రక్తం గడ్డకట్టడంలో సహాయపడే కణాలు _____.
36. రక్తంలో పార్ఫిరిన్ గల కణాలు_____.
37. ఎగ్రాన్యులోసైట్స్, గ్రాన్యులోసైట్స్ _____ చెందిన కణాలు.
38. రక్తంలో ద్రవాభిసరణ పీడనాన్ని కాపాడటంలో పాత్రవహించేవి_____.
39. శరీరంలో ఎలర్జీ ప్రతిచర్యలను తగ్గించేవి _____.
40. రక్తం మొత్తం పరిమాణంలో ప్లాస్మా_____శాతం ఉంటుంది.

## జవాబులు

1. ప్లాస్మా; 2. ప్లాస్మా; 3. ప్లాస్మా; 4. సీరమ్; 5. 85, 90; 6. హెమటాలజీ; 7. ప్లాస్మా; 8. 5; 9. సోడియం ఆక్సలేట్/ సోడియం సిట్రేట్; 10. సెలైన్;11. 0.85–0.9; 12. 6–8; 13. హిపారిన్; 14. ఆమ్ల; 15. 4.5 నుంచి 5. $5x10^6$; 16. ఒంటె; 17. పొడవైన అస్థి మజ్జ; 18. ఎరిత్రోపాయిసిన్; 19. 120; 20. ప్లీహం; 21. హిమోగ్లోబిన్; 22. ఆక్సిజన్, కార్బన్‌డైఆక్సైడ్; 23. $5–9x10^3$; 24. 12 నుంచి 13; 25. 2; 26. బెసోఫిల్స్; 27. బెసోఫిల్స్; 28. న్యూట్రోఫిల్స్; 29. న్యూట్రోఫిల్స్; 30. న్యూట్రోఫిల్స్; 31. లింఫోసైట్లు; 32. లింఫోసైట్లు; 33. మోనోసైట్లు; 34. మోనోసైట్లు; 35. రక్తఫలకికలు; 36. హీమోగ్లోబిన్; 37. తెల్ల రక్తకణాలకు; 38. ఆల్బ్యుమెన్‌లు, గ్లోబ్యులిన్‌లు; 39. ఇస్‌నోఫిల్/ ఎసిడోఫిల్స్; 40. 60.